గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 12-10-2021

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-10-12 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-10-13 | 2021-10-14 | 2021-10-15 | 2021-10-16 | 2021-10-17 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 18.0 | 10.0 | 10.0 | 20.0 | 25.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.2 | 34.2 | 34.9 | 33.2 | 34.1 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.3 | 25.1 | 25.5 | 25.6 | 24.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 80 | 81 | 81 | 80 | 80 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 59 | 52 | 55 | 58 | 58 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10.0 | 8.0 | 8.0 | 9.0 | 10.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 270 | 270 | 260 | 250 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 6 | 6 | 6 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగలో ఆకుమచ్చ తెగులు నివారణగా ఎకరాకు మ్యాంకొజెబ్ 400 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 400 గ్రా. 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకొవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

అనేక చోట్ల కురుస్తున్న వర్షాలకు శిలీంద్రపు తెగుళ్ళు ఆశించకుండ వేరుశనగలో హెక్సకొనజోల్ 2 మి.లీ./ లీ. నీటికి. చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం ఆకాశం మేఘావృతమై వుండి వర్ష సూచన ఉన్నందున వరి కోతలు కోసిన రైతులు కళ్లాలలో వున్న ధాన్యాన్ని తడవకుండా ప్లాస్టిక్ షీట్లతో కప్పి భద్రపరచుకోవాలి. కోతలు, పురుగు / తెగుళ్ళ మందుల పిచికారి చేయదలచిన రైతులు తెరపి ఇచ్చిన తరువాత పొడి వాతావరణంలో ఈ పనులు చేపట్టాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వరుసగా వర్షాలు కురుస్తున్నందున వరిలో గింజ రంగు మారి నల్లనొక్కు తెగులు ఆశించే అవకాశం వుంది. వర్షం ఆగిన వెంటనే నివారణగా ప్రొపికొనజోల్ (టిల్ట్) 1 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి వెన్నులు తడిసేలా పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం జిల్లాలో వర్ష సూచన ఉన్నందున ఆలస్యంగా విత్తిన వేరుశనగలో ఆకు మచ్చ తెగుళ్ళు మరియు కాండం కుళ్ళు ఆశించేందుకు అనుకూలం. నివారణగా వర్షం లేని రోజున, ఎకరాకు మ్యాంకొజెబ్ 400 గ్రా. మరియు కార్బండిజెం 200 గ్రా. (లేదా) హెక్సాకొనజోల్ 400 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి ఒకసారి తరువాత 15 రోజుల వ్యవధితో మరోసారి పిచికారి చేసుకోవాలి. • అధిక వర్షం కురిసి చెరువులు తెగి వేరుశనగ కోత చేపట్టిన పొలాలపై వర్షం నీరు పారి నిల్వ వున్న చోట పొలంలో నిలిచిన నీటిని నేలుపలికి పంపి వేరుశనగ కుప్పలను బాగా ఎండబెట్టి మొక్కల నుండి కాయలను వేరుచేయాలి. • వర్షంలో బాగా తడిచిన కాయలపై మిథైల్ యుజినాల్ 0.5 – 1.0 శాతం ద్రావణాన్ని వేరుశనగ కాయలపై పిచికారి చేసుకొని ఆఫ్లోటాక్సిన్ శిలీంధ్రం ఆశించకుండా బాగా ఆరబెట్టి నిల్వ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | అనేక చోట్ల కురుస్తున్న వర్షాలకు మామిడి పంటలో పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసు కుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం నారుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా మెటలాక్సిల్ 2 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | కూరగాయలు మరియు తీగ జాతి పంటల్లో ఆకు తినే పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ ఫాస్ 2 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |